మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

నేడు వరంగల్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజక వర్గంలో మంత్రి కేటీఆర్ సంక్షేమ సభ నేపథ్యంలో ఖిలా వరంగల్ లోని వాకింగ్ గ్రౌండ్ లో ఏర్పాట్లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ అశ్విని, ఆర్డీఓ, ఎమ్మార్వో లు, పోలీస్ ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న
గౌ॥శ్రీ చల్లా ధర్మారెడ్డి గారికి
స్వాగతం

కాంగ్రెస్ మోసపూరిత

మాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రూ. 2 కోట్ల 13 లక్షలతో నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

నడికూడ, అక్టోబర్ 5, మనం న్యూస్ : కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నడికుడ మండలంలో రూ. 2 కోట్ల 13 లక్షలతో నిర్మించిన నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కేసీఆర్ పథకాల్ని పెంచి ఇస్తామని అర్రాసు పాట హామీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని పార్టీ.. తెలంగాణ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీమా, రైతుబంధు 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. అనంతరం బీసీ బంధు కింద రూ. లక్ష చెక్కులను, దళిత బంధు, మైనారిటీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిఆర్ఎస్ గెలుపుతోనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందన్నారు. మంచి చేసిన కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలువాలని, మళ్లీ కేసీఆర్ ని ఆశీర్వదించాలని

-మిగతా 2లో

పద్మశాలిలంతా ఎమ్మెల్యే నరేందర్ వెంటే

- ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నట్టు తెలిపిన ఖిలా వరంగల్ పద్మశాలి పెద్దలు
- కోట ప్రజలను ఆనాటి రాజుల్లా చూడడమే నా లక్ష్యం
- ఎమ్మెల్యే నరేందర్

ఖిలా వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : 38 వ డివిజన్ ఖిలా వరంగల్ వడమరకోటలో కాకతీయ మిత్ర మండలి కమ్యూనిటీ హాల్, పద్మశాలి వీధిలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ (శ్రీ భక్త మార్కండేయ పరపతి సంఘం) వారి భవన పై అంతస్థుకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితులు ఎట్లా ఉన్నాయి అనేది ప్రజలందరికీ కళ్ళ ముందు కనబడుతుంది అన్నారు. గత పాలకులు ఖిలా వరంగల్ తూర్పు పడమరకోట పట్టించుకున్న నాథుడే లేదని తెలంగాణ సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన

-మిగతా 2లో

సమీకృత అభివృద్ధి...

సబ్బండ వర్గాల సంక్షేమం

- -రాష్ట్రలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత
- -ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు
- -పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే అరూరి
- -బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణి

వరంగల్, అక్టోబర్ 5, మనం ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతీ ఆడబిడ్డ ఆనందోత్సాహలతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ కానుకగా ప్రతీ ఆడబిడ్డకు చీరలు పంపిణి చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండల పరిధిలోని 15 గ్రామాలలో 47 కోట్ల 09 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు, ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో 2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మొత్తం 49 కోట్ల 09 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణి చేశారు. అదే విధంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్

-మిగతా 2లో

పద్మశాలిలంతా
ఎమ్మెల్యే నరేందర్ వెంటే

మొదటి పేజీ తరువాయి... తాము ఎంతో అభివృద్ధి చేశామని వాడవాడన సిసి రోడ్లు డ్రైనేజీలు, ఇద్దరు అభివృద్ధి పనులను చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ 30 లక్షలు కేటాయించడం జరిగిందని నేడు పై అంతస్తు కోసం మరో 33 లక్షల కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ ప్రాంత బిడ్డ అన్ని వర్గాలను ఆదుకోవడం తన బాధ్యతని సబ్బండ వర్గాలను ఒకటిగా చేసి వారి అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు కోట ప్రజలను ఆనాటి రాజుల్లా గొప్పగా చూడడమే తన లక్ష్యమన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనల్ని మభ్యపెట్టి ఓట్లకోసం వేషాలు వేస్తూ మన ముందుకు వస్తారని అట్లాంటి వాళ్ళు ఇంనేడ్లు ఏం చేశారు ఎక్కడ పోయారని వారిని నిలదీయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వనా కనీవినీ ఎరగని రీతిలో నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తున్నామని శుక్రవారం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 15000 మంది కేసీఆర్ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సంక్షేమ సభ ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పరపతి సంఘ అధ్యక్షులు చక్రధర్, దనుంజయ్, రాజందర్, మధు, రామకృష్ణ, శ్యామ్, రాజు పద్మశాలి పెద్దలు ముఖ్య నాయకులు హాజరయ్యారు

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా
-మీ గ్రామాలతో పరిచయాలు తక్కువ
-మీలో ఒక్కడిగా ఉంటా అవినీతిపరుడను కాను
-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 5, మనం న్యూస్ : భూ కబ్జాలు చేయదు, రౌడీయిజం తెలియదు, భూదందాలు రావు, ఎక్కడపడితే అక్కడ తాగడు తినడు, అవినీతి అక్రమాలు తెలియవు మంచోడు అంటేనే ఓటు వేయండి అని టిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం చంద్రు తండా, కోమటి గూడెం, రంగరాయ గూడెం, సముద్రాల, ఇప్పగూడెం అక్కపెల్లి గూడెం గ్రామాలలో గురువారం కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరుడును కాను మీ గ్రామాలతో నాకు పరిచయాలు తక్కువ అయినా నా వద్దకు వచ్చి అనేకమంది మీ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు తీసుకోవచ్చారు ఎప్పుడు నేను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు ఒక్కసారి అవకాశం ఇస్తే మీలో ఒకడిగా ఉంటా గ్రామాలను అభివృద్ధి చేస్తా నీతి నిజాయితీగా పని చేస్తా మీ నాయకుడు అంటే గర్వంగా చెప్పుకునే విధంగా ఉంటా ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసు నియోజకవర్గ ప్రజలకు తెలుసు కావున ఈసారి మీ వద్దకు వస్తున్నాను ఆలోచించండి ఎవరు ఎన్ని చెప్పినా నాకు మద్దతి చిన్నది గెలిపించండి అంటూ కడియం శ్రీహరి ప్రజలతో మమేకమై వారిలో కలివిడిగా తిరుగుతూ మాట్లాడారు.పనులు చేయలేని వాడు, చేతకానివాడు, పని లేనివాడు, పనికిమాలిన వాడు చాలా మాటలు మాట్లాడుతారు. కుట్లే రాయి తీయలే నోడు, ఎట్ల రాయి తీసినట్టు మాట్లాడుతారు. వాళ్ల మాటలు పట్టించుకోవద్దు. తెలంగాణ రాకముందు పరిస్థితి ఏమిటి ? పదేళ్ల తెలంగాణలో కెసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి ఎలా ఉంది సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రంలో ఇటీవల హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో ఆరు గ్యారెంటీలు ప్రకటించింది. ప్రకటించిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ఇటీవల గెలిచిన కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని ఓట్లు అడిగేందుకు వచ్చిన ఆ పార్టీ నేతలను ప్రశ్నించాలన్నారు. బిజెపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ఓట్లు ఎలా అడుగుతారు శ్రీహరి ప్రశ్నించారు.ఉద్యమాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించేందుకు నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.

నేడు మంత్రి కేటిఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

-జిడబ్ల్యుఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా
-క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మాత్యులు కేటిఆర్ శుక్రవారం నగర పర్యటన సందర్భంగా పక్కడ్బందిగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిడబ్ల్యుఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి పర్యటించి ప్రారంభించు, శంకుస్థాపన, సభ జరిగే ప్రాంతాల్లో కమీషనర్ ఏర్పాట్లను పరిశీలించి మరింత సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్, మడికొండలో ప్రారంభించనున్న క్వాడ్ రాంట్ ఐటి టెక్నాలజీస్, రహదారుల భవనాల శాఖ అతిధి గృహం, లష్కర్ బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించే సీఎం అల్పాహారం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.

కేటాయించిన విధులను సంబంధిత అధికారులు అంకితభావంతో నిర్వర్తించాలని, మంత్రి పర్యటన ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా ఖిలా వరంగల్ లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిపి వెంకన్న, సీఎంహెచ్ఓ డా రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్ఓ రమేష్, డిసిపి ప్రకాష్ రెడ్డి డిసి రవీందర్, ఈఈ లు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ మినిస్టర్ పర్యటన వేళ నేడు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

-వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : నేడు తేది 06-10-2023 పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్స వానికి విచ్చేయుచున్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, ఐటి పారిశ్రామిక వాణిజ్య శాఖ మాత్యులు వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకుగాని ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ గురువారం వెల్లడించారు.ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా నేడు అనగా 06-10-2023 ఉదయం 09.00 నుండి రాత్రి 08.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కోనసాగుతాయి. భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు ....

1. ములుగు, భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను. భూపాలపల్లి పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.

2. భూపాలపల్లి, పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పీరిలు గొర్రెకుంట వెళ్ళవలెను.

3. సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. మంత్రి పర్యటనలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.

వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు ....

1. ములుగు, పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సిపిఓ అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండుకు చేరుకోవాల్సిఉంటుంది.

2. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సిపిఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

3. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.

4. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి. వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

సమీకృత అభివృద్ధి...

మొదటి పేజీ తరువాయి... ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్లు, టిఫిన్ బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ఆయా గ్రామాల ప్రజలు కోలాటాలు, దప్పు చెప్పుల్లు, డిజె పాటలతో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని 18 ఏళ్ళు నిండిన ఆడపడుచులందరికి చీరలు అందిస్తున్నదని తెలిపారు. గ్రామాలలోని యువతను క్రీడాల పట్ల ప్రోత్సహించాలని ప్రతీ గ్రామానికి స్పోర్ట్స్ కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శిగా సీఎం కేసీఆర్ నిలుపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా రెండు పంటలు పండిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేయడమే కాకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోందని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం అయినవోలు గ్రామంలోని లోని పలుగురికి ఎమ్మెల్యే గృహాలక్ష్మి ప్రొసీడింగ్స్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపిపి మార్నేని మధుమతి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపిపి మోహన్, ఛైర్మన్ జైపాల్ యాదవ్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, మండల రైతు బందు కన్వీనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు గుంశావలి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అధికార ప్రతినిధి రవీందర్, నాయకులు శ్రీను, మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అదికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత...

మొదటి పేజీ తరువాయి... విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మహిళా సమన్వయ సమితి భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

నర్సంపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో 20 లక్షల నిధులను ప్రభుత్వంచే మంజూరు చేయించినట్టి “నర్సంపేట పట్టణ మహిళా సమన్వయ సమితి భవన్” నిర్మాణం కొరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, అధ్యక్షురాలు చిలువేరు రజనీభారతి, కార్యదర్శి గొర్రె రాధ, గౌరవ అధ్యక్షురాలు పేరుక కరుణ, ఎస్కె ఖాజా బి, వడ్లకొండ స్వరూప, ఆడెపు రమా, బొట్ల సరోజన, గాదే శైలజ, వాసంకరణ, మండల కాంతమ్మ, దాసరి రామ, గుర్రం అరుణ, గుడిపూడి అరుణ, నాడెం ఇందిరా, సుంకరనేని జానకి, తక్కెళ్ళపల్లి ఉమా, సుందరగిరి పుష్పలీల, వజీనపెల్లి శారద, వేముల గౌరమ్మ, వేముల, ఎస్కె వహీదా, వేల్పుల శ్రీలత, దార్ల చంద్రమ్మ, దార్ల రమాదేవి, నాయన సునీత, ఓర్సు అంజలి, తాబేటి భారతమ్మ, చింతకింది సుజాత, ముల్కల ఇందిరా, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు, ఆర్పి లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ టౌన్, అక్టోబర్ 5, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23 వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 23 వ డివిజన్ లోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 35 మంది గురువారం ‘ఓ’ సిటీలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వనా తాను చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వారందరు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పులో బిఆర్ఎస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటు వారి అండగా ఉంటానని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నర్మెట్ట, అక్టోబర్ 5, మనం న్యూస్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ జరిగింది. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆడపడుచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ మహిళల ఆత్మగౌరవం కోసం చీరలు పంపిణీ చేస్తున్నట్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రాముని శివరాజ్ గుప్త తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా

నడికూడ, అక్టోబర్ 5, మనం న్యూస్ : నియోజకవర్గంలోని నడికూడ మండలం ధర్మారం గ్రామంలో రూ. 20.00 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను, చౌటుపర్తి గ్రామంలో రూ. 20.00 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హర్షించదగ్గ ఫలితాలు సాధించిన అయాన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు



హనుమకొండ, అక్టోబర్ 5, మనం న్యూస్ : గురువారం వెలువడిన తెలంగాణ కానిస్టేబుల్ ఫలితాల్లో అయాన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు హర్షించదగ్గ ఫలితాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర అభ్యర్థుల్లో కెల్ల జి సాయి కృష్ణ రెడ్డి రిజిస్ట్రేషన్ నెం 1071845 అనే అభ్యర్థి 200 మార్కుల కు గాను 145 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు, అంతేకాకుండా అయాన్ ఇనిస్టిట్యూట్ నుండి రాష్ట్రంలో అత్యధికంగా ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం 180 కి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ సంఖ్య ఇంకా చాలా పెరుగుతుందని అయాన్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ మొహమ్మద్ అన్వర్ తెలిపారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ ఈ స్థాయి ఫలితాలు సాధించడం చాలా గర్వంగా ఉందని, తమ కృషితో ఈ స్థాయి ఫలితాలు అందించిన విద్యార్థులకు వారికి బోధించిన అయాన్ ఫ్యాకల్టీ టీమ్ కి, ముఖ్యంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఈ సక్సెస్ అంకితం చేస్తున్నట్టు చెప్పారు.

మంత్రి కేటీఆర్ సంక్షేమ సభను

విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ టౌన్, అక్టోబర్ 5, మనం న్యూస్ : ‘ఓ’ సిటీలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్ తో పాటు కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఇంచార్జ్ బాద్యులతో ఎమ్మెల్యే నన్నపునేని సమావేశం ఏర్పాటు చేశారు. ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో జరగనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన, సంక్షేమ సభకు మంత్రి కేటీఆర్ విచ్చేయుచున్న సందర్భంగా స్వాగత ఏర్పాట్లు, సభ విజయవంతంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

కట్ర్యాలలో సారథుల ప్రదర్శన

వరంగల్ కల్చరల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : వర్ధన్నపేట మండలం కట్ర్యాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన వైభవంగా జరిగింది జిల్లా కలెక్టర్ జిల్లా పౌర సంబంధాల శాఖ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు గురించి కళాకారులు తమ పాటలతో ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత దోమల నివారణ గురించి క్లుప్తంగా వివరించారు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే తాము నివసించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల టీం లీడర్ గొలుసుల రంజిత్, బరిగల బాబు. కుమార్, బరిగల వెంకటేశ్వర్లు, ఇజ్జగిరి గణేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎటుకూరి జయరాజు ఆధ్వర్యంలో జోడో యాత్రకు కదిలిన కాంగ్రెస్ కార్యకర్తలు

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : తిమ్మరాయన్‌పాడు గ్రామం నుండి చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు నుండి ఉప్పరపల్లి రోడ్డు వరకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ట్రాక్టర్లు, ఆటోలు, బైకుల ద్వారా తరలివెల్లి యాత్ర నిర్వహిస్తున్న మాధవరెడ్డికి సంఘీభావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు శాఖమూరి పాపయ్య, ఎండి నిజాముద్దీన్, జోర్నెస్ నరిశెట్టి, కొండవీటి శౌర్రాజు, ఏటుకూరి దేవదానయ్య, యద్దనపెల్లి శోభ, పూదోట రాయన్న, మంద నరేష్, మంద విజయ్, ఎండి హుజూర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనకు వేలాదిగా తరలి రావాలి

లింగాల ఘనపురం, అక్టోబరు 5, మనం న్యూస్ : ఈనెల 8 న ఏఐటీయూసీ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక గర్జన కు వేలాదిగా భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు వేలాదిగా తరలి రావాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానంద్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు గురువారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని బ్రతుకుతున్న కార్మికులను పట్టించుకోలేకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపెల్లి జనార్దన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల పెద్ద మైసయ్య, మండల అధ్యక్షులు బొట్ల రాములు, బొట్ల మహేందర్, బర్ల అంజయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, సిహెచ్ నరసయ్య, పి ప్రభాకర్, అనిల్, బిక్షపతి, రచ్చ దేవేందర్, ఏలూపుల యాదగిరి, నక్క భాస్కర్, పాలమాకుల నరసయ్య, ఎదునూరి యాకయ్య, నక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చల్లా

పరకాల, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఈ నెల 9 న పరకాలలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభం చేయనున్న పరకాల మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమా

ప్రభుత్వ శ
యాత్ర
అఖిల భారతీయ విద్యార్థి
VP జనగామ జిల్లా

-టీఎస్పీఎస్సీ చైర్మన్ ను వెంటనే తొలగించాలి

-రాష్ట్ర ప్రభుత్వ శవయాత్ర టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ, గ్రూప్ 1 రద్దు నైతిక బాధ్యత వహించి సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలి

-ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్

జనగామ, అక్టోబర్ 5, మనం ప్రతినిధి : ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ గ్రూప్ పేపర్ రద్దును నిరసిస్తూ స్థానిక నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకి 2000 మంది విద్యార్థులతో శవయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట కార్యదర్శి చింతకాయల ఝున్సీ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలుగా పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తూ ఉద్యోగాలు ఇవ్వకుండా పూర్తిగా పేపర్ లీకేజీలు లిక్కర్ మాఫియాలకు తెరలేపుతుందని. విద్యార్థుల ఆశాయాల పైన నీళ్లు చల్లుతూ విద్యార్థుల జీవితాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష 91 వేల ఉద్యోగాలు పెండింగ్ లో ఉంచి విద్యార్థుల కుటుంబాలని రోడ్డుకి ఈడ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రని వీడి యుద్ధ ప్రాతిపదికన నిరుద్యోగులందరికీ ఉద్యోగాల అవకాశాలు ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. టిఎస్పీఎస్సీ చైర్మన్ సెక్రటరీ లను తొలగించి కఠినమైన చర్యలు తీసుకోవాలనీ అలాగే సంబంధిత సిబ్బందిని తొలగించి అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించి వెంటనే ఉద్యోగాలను కల్పించాలని వారు తెలియజేశారు. టిఎస్పీఎస్సీ ప్రక్షాళన చేయాలి లేని పక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనులు విద్యార్థులోకం ఏకమై భవిష్యత్తును పణంగా పెట్టి ప్రాన త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం వస్తే నియామకాలు సక్రమంగా జరుగుతాయని కలలు కన్నారో ఎన్ని సంవత్సరాలలో ఒక్క నియామకములను నియమించిన దాకా లేని పరిస్థితి కనీసం టీఎస్పీఎస్సీ ద్వారనైనా ఒక్క పోస్టు సరిగా రిక్రూమెంట్ చేయలేని రాష్ట ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలిస్తుందని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ, గ్రూప్ 1 రద్దుకు నైతిక భావిద్యత వహించి ఇక రాష్ట్ర ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని అన్నారు టీఎస్పీఎస్సీ తప్పిదాలకు బాధ్యులైన వ్యక్తులను వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రూప్ వన్ పరీక్షను వెంటనే నిర్వహించి ఎలక్షన్ కంటే ముందే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. టీఎస్పీఎస్సీ బోర్డ్ చైర్మన్ సెక్రటరీలను వెంటనే తొలగించి హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్, హర్ష జి, నగర కార్యదర్శి, వంశీ, అరవింద్, నవీన్, కార్తీక్, నరేష్, కర్ణాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

డిమాండ్స్ …………

1 టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కి, గ్రూప్ -1పరీక్ష రద్దుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి.

2. టీఎస్పీఎస్సీ తప్పిదాలకు బాధ్యులైన వ్యక్తులపై న్యాయ విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

3. టీఎస్పీఎస్సీ ని రద్దు చేయాలి.

4. టిఎస్పీఎస్సీ లో అర్హులైన అనుభవం వున్నవారిని టీఎస్పీఎస్సీ సభ్యులుగా నియమించాలి.

5. కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైనటువంటి సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలి.

6. టీఎస్పీఎస్సీ ప్రాసన పైన సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి.

7. గ్రూప్-1 పరీక్షను వెంటనే నిర్వహించి ఎలక్షన్ల కంటే ముందే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి.

8. రాజకీయ పునరావసన కేంద్రంగా కాకుండా అర్హులైన పారదర్శకత పాటించే అధికారులను నియమించాలి

9. టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించి వారని అరెస్టు చేయాలి.

తెలంగాణ ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ అజెండా

-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 5, మనం న్యూస్ : తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది, వారి శ్రేయస్సు కోరేది ఒక్క కేసీఆర్, గులాబీ జెండా మాత్రమేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికుడ మండలాలల్లోని వివిధ గ్రామాలకు చెందిన 133 మంది కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ లబ్ధిదారులకు గాను రూ.1 కోటి 33 లక్షల 15 వేలకు పైగా విలువచేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ అసలు అజెండా అని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి లది ఓట్ల ఆరాటమైతే కేసీఆర్‌ది తెలంగాణ ప్రజల బతుకుదెరువు, అభివృద్ధి ఆరాటమన్నారు. కాంగ్రెస్ ప్రజలను గోస పెట్టే పార్టీ అయితే, బిజెపి ప్రజలను మోసం చేసే పార్టీ అని దుయ్యబట్టారు. వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు చేసిందేమిలేదని అన్నారు. మన రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమచేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ ర్వాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రజలకు నేరుగా చేరవేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులు సంతోషంగా ఉండాలనేదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష

పర్వతగిరి, అక్టోబర్ 5, మనం న్యూస్ : మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయితీ లో స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో గురువారము మహిళలకు గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ దసరా పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగ రోజు మహిళలు ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని చీరలను పంపిణీ చేశారని అన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రిస్మస్ పండుగలకు క్రిస్టియన్లకు, బతుకమ్మ పండుగకు ఇలా అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా కృషి చేస్తున్నారని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మహిళలు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జనసేనతోనే మార్పు సాధ్యం

నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 5, మనం న్యూస్ : నియోజకవర్గంలో జనసేనపార్టీతోనే రాజకీయ మార్పు సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఘనపూర్ నియోజకవర్గం నుండి జనసేన బరిలో ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో మార్పు కోసం అధినేత పవన్ కళ్యాణ్ యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నికల బరిలో దింపుతున్నారని తెలిపారు. నియోజక వర్గంలో జనసేన మార్క్ చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పట్ల పోరాడమన్నారు. విద్యార్థి సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. డిగ్రీ కాలేజీ, ఫైర్ స్టేషన్, అమరవీరుల స్తూపం మంజూరులో జనసేన పోరాట పాత్ర ఉందన్నారు. యువత అండదండలతో ఎన్నికల్లో జనసేన జండా ఎగరవేస్తామని వ్యాఖ్యనించారు. పాలకుల అసమర్థత వల్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నదని ఏద్దేవా చేశారు. నియోజకవర్గానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రజలు తరపున జనసేన పోరాడుతుందన్నారు. వారం రోజుల్లో 'జనంలోకి జనసేన' నినాదంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటిస్తామని తెలిపారు. ప్రజాసమస్య పట్ల పాలకులను ప్రజల మధ్య నిలదిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు జనసేనపార్టీని ఆదరించాలని కోరారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ రజాక్, అక్కెనపెల్లి సాయి, మునిగాల పవన్, పోలె ప్రశాంత్, వినయ్, సమ్మయ్య, బన్నీ, వినోద్, విశాల్, అసిఫ్ తదితరులు ఉన్నారు.

48 వ డివిజన్‌కు చెందిన పలువురు నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

హనుమకొండ టౌన్, అక్టోబర్ 5, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 48 వ డివిజన్ దర్గా కాజిపేటకు చెందిన సుమారు 50 మంది యువకులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి సాదరంగా ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెరాస పాలనకు విసుగు చెందిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు,తెరాస నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు, ఎన్నికల సందర్భంగా కేసీఆర్ నిరుద్యోగులకు, పట్టభద్రుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదు, ఇంటికో ఉద్యోగమన్న కేసీఆర్ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కాయి. గ్రేటర్ డివిజన్లలో అభివృద్ధి చేసిందేమీ లేదని, డివిజన్లలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు, రాబోయే ఎన్నికల్లో మోడీ, కేసీఆర్ కు గుడ్ బై చెప్పడానికి ప్రజలు రెడీ గా ఉన్నారు, కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో గుంటి రాము, మదన్ విజయ్, గబ్బెట సెల్వన్, గబేట విజయ్, గబ్బెట వినయ్, దుగ్గిమ్పూడి సుధాకర్ రెడ్డి, మాలోత్ భీమ, జోసెఫ్ రెడ్డి, బి రాకేశ్, వెంకట్ నారాయణ, రఘునాద్ సర్, పి రాజు, ఎల్ రవి, రోహిత్ నిఖిల్ సింగ్, కుమార్ అమీర్, యూసఫ్ చారి, రకేశ్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్‌కె అమర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, మట్టడ కుమార్, లావుడ్య రవి, లెంకలపల్లి శ్రీనివాస్, ఏం. వేణు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన నాయకులు

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : వరంగల్ జెడ్పి కో-ఆప్షన్ నిధుల నుండి దాదాపు 5 లక్షల రూపాయల నిధులతో చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఖబరిస్తాన్ నుండి చిట్టె లింగయ్య ఇంటి వరకు నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ, సిసి నిర్మాణ పనులను జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, ముస్లిం మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడు ఎండి అయ్యూమ్, భారాస యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సహాకారంతో జెడ్పి కో-ఆప్షన్ నిధులు దాదాపు 5 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దారావతు శ్రీను, నాయకులు జున్నుతుల శ్రీధర్ రెడ్డి, గొడిశాల సురేందర్, గట్ల రాంబాబు, ఎడ్ల మల్లయ్య, కంకల రాజు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఎంబీబీఎస్ విద్యార్థి

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : సరస్వతి దేవి కరుణించిన లక్ష్మీదేవి మాత్రం తన చెంత లేకపోవడంతో ఎంబీబీఎస్ సీటు వచ్చినప్పటికీ చదవలేక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ విద్యార్థి దీన సంఘటన.. చెన్నారావుపేట మండలానికి చెందిన పత్తినాయక్ తండా నివాసి. జాటోత్ అనిల్ కుమార్ పదో తరగతి వరకు అమీనాబాద్ లోని ప్రభుత్వ తెలంగాణ మోడల్ హైస్కూల్లో చదివి 10 వ తరగతిలో 9.3 మార్కులు, ఇంటర్ కాకతీయ జూనియర్ కాలేజీ నర్సంపేట 800 మార్కులు, నీట్ లో 400 పైగా తెచ్చుకొని టిఆర్ఆర్ మెడికల్ కాలేజీలో సీట్ సాధించాడు. కానీ ఏడాదికి కాలేజీ ఫీజు రెండున్నర (2.5) లక్షలు కట్టుకోలేని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో పైసలు కావాల్సిన డబ్బుల కోసం దాతల కోసం ఎదురుచూస్తున్నాడు. ఎవరైనా దాతలు సహాయం చేసి తన డాక్టర్ కావాలనే కలను నెరవేరిస్తే వారికి రుణపడి ఉండాలని చేతులు జోడించి నమస్కారం చేస్తున్న అన్నాడు.

వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సర్పంచ్ పర్కాల రమేష్

పర్వతగిరి, అక్టోబర్ 5, మనం న్యూస్ : కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను కొంకపాక గ్రామ సర్పంచ్ పర్కాల రమేష్ గురువారం ప్రారంభించారు. విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందించేందుకు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. మండలంలోని కొంకపాక గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ఏ బిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో పల్లెల్లో వేస్ట్ సైడ్, జంతు పశుపక్షాదుల మలమూత్రాలు వలన నీటి కాలుష్యం ఎక్కువ అవ్వడం జరుగుతున్నది ఈ కాలుష్యం వలన సురక్షితమైన నీరు మనకు అందుబాటులో ఉండకపోవడం జరుగుతున్నది దీనివలన పిల్లలు పెద్దలు అందరూ కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. దీన్ని నిర్మూలించాలి అంటే తప్పనిసరిగా పిల్లలందరూ కూడా సురక్షితమైన నీటిని త్రాగాలని కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు సహకారంతో మన గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయడం శుభ పరిణామం అన్నారు.పిల్లలందరూ కూడా ప్రతిరోజు సురక్షితమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ప్రతి ఒక్క విద్యార్థికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఎంపీటీసీ కరిమెళ్ళ మోహన్ రావు,కమ్యూనిటీ ఎడ్యుకేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, కమిటీ చైర్మన్ సువర్ణ లింగయ్య, రీజినల్ మేనేజర్ సిహెచ్ శ్రీను, టెక్నికల్ మేనేజర్ పాల్గొన్నారు.

ఎన్నికల ముందు శిలాఫలకాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మరు

-రానున్న ఎన్నికల్లో నర్సంపేటలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తా

-బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండండి

-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఎన్నికల ముందు అభివృద్ధి పేరుతో శిలాఫలకాలు వేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం చెన్నారావుపేట గ్రామంలో తిమ్మరాయిని పహాడ్ క్రాస్ రోడ్డు నుండి పాత ముగ్దుంపురం గ్రామ శివారు వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని 30 గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా తరలివచ్చి దొంతి మాధవ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అలాగే అక్కల్‌చెడ గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు తీసుకువచ్చిన ప్రభ బండి పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చెన్నారావుపేట - నర్సంపేట ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి పాఖాల (మున్నేరు) వాగుల పై బ్రిడ్జి, చెక్ డ్యాముల నిర్మాణాలు చేపట్టని ఎమ్మెల్యే ఎన్నికల ముందు బ్రిడ్జి, చెక్ డ్యాముల నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని చెబుతూ శిలాఫలకాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అంతేకాక పార్టీ మారితేనే దళిత బంధు, గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి బిఆర్ఎస్ పార్టీలోకి చేర్పించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఒరిగేది ఏమీ లేదని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి గ్రామాల్లోని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాల అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. రానున్న ఎన్నికల్లో నర్సంపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి గ్రామాల్లోని ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి తక్కల్లపల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సర్పంచులు సిద్ధన రమేష్, తూటి పావని రమేష్, తప్పెట రమేష్, భూక్య బద్రు నాయక్, తిమ్మరాయ నిపాడు కాంగ్రె గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ రూపిక శ్రావన్ కుమార్, ఎల్లయ్యగూడెం ఎంపీటీసీ రమాబాయి మైబు సింగ్ రాథోడ్, ఎడ్ల నారాయణరెడ్డి, ఆవుల రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, పులిశేరు రాజేందర్, పోలెపల్లి బిక్షపతి, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, హంస భద్రయ్య, లక్కరాజు, మంద విజయ్, విజయ్, జోర్నేస్, నిజాముద్దీన్, సురేష్, పెద్దమ్మల రాజేందర్, బానోతు వీరన్న, కరెడ్ల శివ, ఈర్ల శ్రీనివాస్, లావుడియా వెంకన్న, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే చల్లా కి వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు

పరకాల, అక్టోబర్ 5, మనం న్యూస్ : నడికూడ లో ఉన్నటువంటి సమస్యలపై ఎమ్మెల్యే చల్లారెడ్డి కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడికూడ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో నడిపిస్తున్న ఎంపీడీఓ ఆఫీస్ వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తున్న ఎంపీడీఓ ఆఫీస్ ను తీసేయాలన్నారు పరకాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలి అన్నారు. అలాగే ఎస్ఎంఎస్ హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని పరకాల లో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించి ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. వెంటనే ఎమ్మెల్యే గారు స్పందించి పలు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బొజ్జ హేమంత్, యశ్వంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : బతుకమ్మ పండుగ ఆనందోత్సహాల నడుమ జరుపుకోవాలని తిమ్మరాయిని పహాడ్ గ్రామ సర్పంచ్ కొండవీటి పావని ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నుండి బతుకమ్మ కానుకగా మంజూరైన బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ చీరలను మహిళలు సద్వినియోగం చేసుకొని బతుకమ్మ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారావత్ రమేష్, సట్టు గిరిబాబు, ఇలసరపు సతీష్, నరేష్, కిషోర్, కిరణ్, జాటోతు రజిత తదితరులు పాల్గొన్నారు.

నేడు కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో స్కోపస్ ఇండెక్సింగ్ 5వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడి

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసిఈ), కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసి3టి–2023) పై 5 వ స్కోపస్ ఇండెక్సింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను అక్టోబర్ 6,7 2023 లో నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ స్ప్రింగర్ ఆమోదించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ (ఐసి) అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరబాద్ డిఆర్‌డిఎల్ సంస్థ సైంటిస్ట్ ఎఫ్ ఆకుల నరేష్, గౌరవ అతిథగా హెరియొట్ వ్యాట్ యూనివర్సిటీ, ఎడిన్ బర్గ్, యుకె, ప్రొఫెసర్ మాతిని సెల్వతురై, 2 వ గౌరవ అతిథగా నిట్ వరంగల్ ఈసిఈ విభాగపు ప్రొఫెసర్ అండ్ ఐసి3టి ఎడిటర్, డా టి కిషోర్ కుమార్, 3 వ గౌరవ అతిదిగా ఐసి3టి కరెస్పాండింగ్ ఎడిటర్ అండ్ హెడ్ సిఎస్ఈ విభాగం, సిఎంఆర్‌టిసిహెచ్ ప్రొ డా కె సృజన్ కుమార్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, అధ్యక్షులు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ సదస్సు ప్రారంభ కార్యక్రమాన్ని గ్రేస్ చేస్తారు. ఈ సదస్సుకు కాన్ఫరెన్స చైర్ అండ్ కన్వీనర్ గా ప్రొఫెసర్, డాక్టర్ బి రమాదేవి, ప్రోగ్రామ్ చైర్ అండ్ హెడ్, ఈసిఈ విభాగం, డాక్టర్ ఎం రాజు, కో ఆర్డినేటర్స్ గా డాక్టర్ కె రాముడు, డాక్టర్ కె సౌజన్య, కో ఆర్డినేటర్స్ గా అబ్దుల్ ముఖీమ్, సిహెచ్ పవన్ కుమార్ వ్యవహరిస్తారు. ఇంకా ఈసిఈ విభాగం సీనియర్ ప్రొఫెసర్, డాక్టర్ జి రఘోత్తంరెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ హెడ్ పీఎస్‌డీ డాక్టర్ డి ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొననున్నారు. ఈ సదస్సు లో 400 పై చిలుకు రీసెర్చ్ పేపర్ లు రిజిస్ట్రేషన్ కోసం పంపగా అందులో 70 ప్రామాణిక పరిశోధన పత్రాలను ఎంపిక చేశారు. ఇట్టి పరిశోధన పత్రాలను 8 ట్రాక్స్ లలో రిసెర్చర్స్ ప్రసెంట్ చేయనున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి సగర్వంగా తెలిపారు.

మీడియా స్వేచ్ఛను హరిస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే

హైదరాబాద్, అక్టోబర్ 5, మనం న్యూస్ : పాలకులు మీడియా స్వేచ్ఛను హరించడమంటే, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను గర్హిస్తూ హైదరాబాదులో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజే దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ సర్కిల్ లో ఐజేయూ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించారు. కేంద్రంలో ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపడం సహించారనిదన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. ఎందుకు సోదాలు జరుపుతున్నారో, ఎందుకు అరెస్టులు చేస్తున్నారో తెలపకుండా చీకటి రోజులను గుర్తు చేసే విధంగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించారన్నారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసిన విద్యుత్ వినియోగదారులు

-విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే వినియోగదారుల సదస్సు

-సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక - (CGRF-I)
తేది. 05-10-2023

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మన న్యూస్ : విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే విద్యుత్ వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేసినట్లు సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవాలోపాలను సత్వరం పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేకూర్చుటకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తుందన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరంలో ఫిర్యాదు చేస్తే వెంటనే స్థానిక విద్యుత్ అధికారుల సహాయంతో విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై కొంతమంది లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేశారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ ఫైనాన్స్ మెంబర్ చరన్‌దాస్, సిజిఆర్ఎఫ్ మెంబర్ ఇండిపెండెంట్ నరేందర్, విద్యుత్ నర్సంపేట డిఈ సదానందం, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్, తిమ్మరాయిని పహాడ్ గ్రామ రైతుబంధు కన్వీనర్ కొండవీటి ప్రదీప్ కుమార్, పిండి బిక్షపతి, నర్సంపేట డివిజన్, నెక్కొండ సబ్ డివిజన్ ఏడీఈ లు, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆశీర్వాదంతో టిఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ సాధిస్తాం

- బతుకమ్మ చీరల పంపిణీ చేసిన నన్నపునేని

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందించనున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 32 వ డివిజన్ భగత్ నగర్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వనా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందించనున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు పెద్దన్నల ముసలి వాళ్లకు పెద్ద కొడుకుల మారి దసరా బతుకమ్మ పండుగ నాడు వాళ్ళ ముఖాల్లో సంతోషాలు వెల్లువిరియాలని బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని కేసీఆర్ అభివృద్ధి సంక్షేమాన్ని యావత్ తెలంగాణ ప్రజలకు అందిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతో బిఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్ సాధించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో రెండోసారి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న తనని గొప్పగా గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మరవి, కుడా డైరెక్టర్ మొడెం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, రాంకి యాదవ్, హరీష్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నన్నపునేని

వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 5, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో బాగంగా మండిబజార్ లో 24,25 వ డివిజన్లకు సంబంధించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుతోట తేజస్విని శిరీష్, బస్వరాజు శిరీష శ్రీమాన్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అదికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన భార్యభర్తలు

చెన్నారావుపేట, అక్టోబర్ 5, మనం న్యూస్ : కానిస్టేబుల్ ఉద్యోగాలకు భార్యాభర్తలు ఇద్దరు ఎంపికయ్యారు. మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన పెంతల బుచ్చిరెడ్డి-రమ దంపతుల కుమారుడు రాజేందర్ అతని భార్య కల్పన ఇద్దరు సివిల్ కానిస్టేబుల్లుగా ఎంపికయ్యారు. భార్యాభర్తలు ఇద్దరూ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాక వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ టౌన్, అక్టోబర్ 5, మనం న్యూస్ : మంత్రి కేటీఆర్ చేతులు మీదుగా ఇటీవలే వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ కు శంకుస్థాపన జరిగిన విషయం విదితమే అందులో భాగంగా గురువారం పనులు ప్రారంభించిన తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నాయుడు పంపు జంక్షన్ వద్ద హాజరై కొబ్బరికాయ కొట్టారు.

కమ్యూనిటీ హాల్ భవన్ మరమ్మత్తుల కోసం శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ కరీమాబాద్, అక్టోబర్ 5, మనం న్యూస్ : వరంగల్ కరీమాబాద్ లో ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి 18 లక్షల వ్యయంతో నేతాజీ ఆదర్శ సోషల్, కల్చరల్ ట్రస్ట్ ఆదర్శ పరపతి సంఘం యొక్క కమ్యూనిటీ హాల్ భవన్ మరమ్మత్తుల కోసం శుక్రవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిద్ధం రాజు, మాజీ కార్పొరేటర్ ధర్మపురి కల్పన సంజయ్ బాబు, కూడా డైరెక్టర్ మోడం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, పూజారి విజయ్, మంద వెంకన్న, పరపతి సంఘ పెద్దలు, ముఖ్య నాయకులు డివిజన్ పెద్దలు హాజరయ్యారు

మంత్రి కేటీఆర్ సంక్షేమ సభకు పక్కడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, అక్టోబర్ 5, మనం న్యూస్ : మంత్రి కేటీఆర్ పక్కడబందీగా ఏర్పాట్లు చేయాలని ఈ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఖిలా వరంగల్ గ్రౌండ్స్ లో జరిగే సంక్షేమ సభ ఏర్పాట్లను కలెక్టర్ గురువారం శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ తో కలిసి కలెక్టర్ ఖిలా వరంగల్ సంక్షేమ సభా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖులకు సీటింగ్ ఏర్పాట్లు లబ్దిదారులకు, ప్రజలకు సిటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి పర్యటన మొదలై పూర్తయ్యే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. రెవిన్యూ, పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, తదితర విభాగాలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికారులను కోరారు.

శ్రీ దాస్యం వినయ భాస్కర్ గారు

ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే,
హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

నేడు (అక్టోబర్ 6)
సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం!

నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో
పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు
మరియు బహిరంగ సభకు విచ్చేయుచున్న
రాష్ట్ర ఐ.టి. కమ్యూనికేషన్, పరిశ్రమలు మరియు
మున్సిపల్ శాఖామాత్యులు

గౌ।। శ్రీ కేటీఆర్ గారికి
స్వాగతం.. సుస్వాగతం..

బహిరంగ సభ : ఉదయం 10.00 గం.లకు
హయగ్రీవాచారి గ్రౌండ్, హనుమకొండ.

భారత రాష్ట్ర సమితి - హనుమకొండ జిల్లా